ఈనాడు
epaper.eenadu.net

# విద్యారంగంలో ఎగ్జిబిషన్ సొసైటీ సేవలు అభినందనీయం

అబిడ్స్, న్యూస్‌టుడే: విద్యా రంగంలో ఎగ్జిబిషన్ సొసైటీ అందిస్తున్న విస్తృత సేవలు ప్రశంసనీయమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి మాజీ ఛైర్మన్ ప్రొ. ఆర్.లింబాద్రి అన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ అనుబంధ విద్యా సంస్థ అయిన సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహా విద్యాలయం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని గాంధీ సెంటినరీ హాలులో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొ.లింబాద్రి బీ ఫార్మసీ, ఎంఫార్మసీ పూర్తి చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. విద్యాసంస్థ ఛైర్మన్ డా.వీ. ప్రభాశంకర్ స్వాగతోపన్యాసం చేస్తూ ఈ ఏడాది 80 మంది విద్యార్థులు ఫార్మసీ విద్యలో పట్టభద్రులు అయ్యారని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి సురేందర్‌రెడ్డి, మహావిద్యాలయం కార్యదర్శి టీ.హన్మంతరావు, డైరెక్టరు ఎస్.శ్రీనివాస్, ప్రిన్సిపల్ డా.జీ.మమత, వైస్ ప్రిన్సిపల్ డా.శిరీష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



పట్టాలు అందజేస్తున్న ప్రొ.ఆర్.లింబాద్రి. చిత్రంలో డా.ప్రభాశంకర్, నిరంజన్ తదితరులు

eenadu epaper

Date : 27/10/2024 EditionName : TELANGANA( HYDERABAD )
PageNo : 03

నమస్తే తెలంగాణ

# ప్రపంచానికే ఔషధం అందించిన గొప్ప చరిత్ర హైదరాబాద్‌ది



గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ఆర్. లింబాద్రి

అబిడ్స్, అక్టోబర్ 26 : కోవిడ్ సందర్భంగా దేశంతో పాటు ప్రపంచానికే ఔషధం అందించిన గొప్ప చరిత్ర హైదరాబాద్‌కు ఉందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సరోజినీ నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయ చైర్మన్ డాక్టర్ బి. ప్రభాశంకర్ నేతృత్వంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై.. విద్యను పూర్తి చేసుకుని బయటకు వెళ్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వనితా ఫార్మసీ కళాశాల నంబర్ వన్‌గా ఉందని, విద్యార్థులకు తక్కువ ఖర్చుతో చక్కని బోధన అందించి చదువుకున్న ప్రతి ఒక్కరికీ ప్లేస్‌మెంట్ కల్పించేందుకు యాజమాన్యం పాటు పడుతోందని అన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ బి. ప్రభాశంకర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉత్తమమైన విద్యా బోధన అందిస్తున్నామన్నారు. అంతకు ముందు విద్యార్థినులకు గాడ్యుయేషన్ సర్టిఫికెట్‌లతో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి బి. హనుమంతరావు, కోశాధికారి సంధ్య దేపాల, సంయుక్త కార్యదర్శి చంద్రజిత్‌సిగ్, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ ఎస్. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. మమత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె శిరీష, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లి, దండ్రులు పాల్గొన్నారు.

సాక్షి

# ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రొఫెసర్ లింబాద్రి, డాక్టర్ ప్రభాశంకర్

అబిడ్స్: వైద్య రంగంలో హైదరాబాద్‌కు ప్రపంచంలోనే పెద్ద చరిత్ర ఉందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి పేర్కొన్నారు. శనివారం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సరోజినీ నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయ చైర్మన్ డాక్టర్ బి.ప్రభాశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యను పూర్తిచేసుకొని బయటకు వెళ్తున విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫార్మసీ కోర్సుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మానవ జీవన విధానంలో మంచి ఆరోగ్యానికి ఔషధాలను తయారు చేసే నూతన జనరేషన్‌కు వనిత ఫార్మసీ కళాశాల వేలాది మందిని సమాజానికి అందించడం గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వనిత ఫార్మసీ కళాశాల నెంబర్:1 స్థాయిలో ఉందని విద్యార్థులకు తక్కువ ఖర్చుతో చక్కని బోధన అందిస్తుందని ప్రతి విద్యార్థికి ప్లేస్‌మెంట్ కూడా ఇప్పించడం ఎంతో సంతోషకరమన్నారు. క చైర్మన్ డాక్టర్ ప్రభాశంకర్ మాట్లాడుతూ..సరో యుడు వనిత ఫార్మసీ మహా విద్యాలయ విద్యా ఉత్తమమైన విద్యాబోధనను అందిస్తున్నామ విద్యార్థులు తమ తమ గమ్యస్థానాలు చేరేవిధం శాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందన్నా కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి బి.హన్మం కోశాధికారి సంధ్య దేపాల, సంయుక్త కార్యదర్శి జిత్ సింగ్, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు నీర కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ శ్రీ ప్రిన్సిపాల్ టి.మమత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ప్రొఫెసర్ లింబాద్రి, తదితరులు

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**అఫ్జల్‌గంజ్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి):** కొవిడ్ సమయంలో ప్రపంచానికే ఔషధం అందించిన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సరోజినినాయుడు వనిత మహా విద్యాలయ గ్రాడ్యుయేషన్ డే శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమం ముఖ్యఅతిథులు ప్రొఫెసర్ లింబాద్రి ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ సభ్యులు, కళాశాల అధ్యాపకులతో కలిసి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఫార్మసీ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విజయం వెనక తల్లిదండ్రులు, అధ్యాపకుల కృషి మరువలేనిదని పేర్కొన్నారు.